# కర్నూలు | నంద్యాల వార్త

1 జూలై , 2023 శనివారం పేజీలు 4


# పేదప్రజలకు అండగా వైసిపి ప్రభుత్వం

– మంత్రి గుమ్మనూరు జయరాం



ఆస్పరి, జూన్ 30, ప్రభాతవార్త : రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నగరూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ సావిత్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రూ.30లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డుకు భూమిపూజ చేశారు. అలాగే సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా వారికి చేకూరిన లబ్ధికి సంబంధించిన పత్రాలు అందచేశారు. నివాస గృహాల మధ్య ఎలాంటి రక్షణ లేకుండ అపాయకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చూసిన మంత్రి విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల లోపల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ అర్హత ప్రమాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిలకు రూ.55లక్షలు మంజూరయ్యాయన్నారు. గ్రామంలో రూ.17లక్షలతో డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించామన్నారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, జడ్‌పిటిసి దొరబాబు, మాజీ మండల కన్వీనర్ సుంకర రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఎంపిటిసి శంకరప్ప, మాజీ ఎంపిటిసిలు మురళీమోహన్, పాండ, ప్రసాద్, ఆస్పరి, ఆలూరు వైకాపా కన్వీనర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రాలో మూడు రాజధానులు..!

- ఆదోనిలో మూడు కోర్సులు,ముగ్గురు అధ్యాపకులు.. అంటూ డిగ్రీ కాలేజీని నీరుగార్చిన వైకాపా నాయకులు
- ప్రజలకు కావాల్సింది శంకుస్థాపనలు కాదు..
- డిగ్రీలో మూడు ఆదరణ లేని కోర్సులు పెట్టి విద్యార్థి జీవితాలతో చెలగాటం..
- కళాశాల బిల్డింగ్‌పై స్పష్టత లేకుండానే వైసిపి యువ నాయకులు మనోజ్‌రెడ్డి గొప్పలు..
- జనసేన ఇంచార్జ్ నాయకర్ మల్లప్ప

ఆదోని, జూన్ 30, ప్రభాతవార్త

ఆదోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదరణలేని మూడు కోర్సులు పెట్టి విద్యార్థుల జీవితాలతో వైసిపి ప్రభుత్వం చెలగాటమాడుతుందని జనసేన ఇంచార్జ మల్లప్ప పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు చూస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై జీఓ ఇస్తే నాలుగేళ్లు అమలు చేయకుండ ఆగమేఘాల మీద వచ్చేఏడాది ఎన్నికలు వస్తాయని ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెచ్చామని గొప్పలు చెప్పుకునేందుకు మరో మారు జీఓ జారీ చేసిందన్నారు. స్థల సేకరణ చేయకుండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిల్డింగ్ ఎక్కడ లేని స్పష్టత ఇవ్వకుండానే స్థానిక వైసిపి నాయకులు తాము ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. డిగ్రీలో 11కోర్సులు ఉంటాయని చెప్పి ఇప్పుడు కేవలం ఆదరణ లేని మూడు కోర్సులతో సరి చేస్తున్నారన్నారు. అవి కూడా భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగకరంగా లేని కోర్సులు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సౌకర్యాలు, అసరమైన ఇన్‌స్ట్రక్చర్‌తో పాటు అధ్యాపకులు కూడా లేరన్నారు. ఇంచార్జ ప్రిన్సిపల్‌తో పాటు ముగ్గురు అధ్యాపకులను మాత్రమే నియమించి ఇన్ని కోర్సులకు ఏ విధంగా భోదిస్తారో మీరే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో వైకాపా ప్రభుత్వం వచ్చాక జగన్‌రెడ్డి ఉన్న రాజధానిని మూడు రాజధానులుగా ప్రకటన చేసి అభివృద్ధిని పాతాలంలో తొక్కి ఎలా నీరుగార్చారో నేడు ఆదోని వైకాపా నాయకులు డిగ్రీ కళాశాల విషయంలో చేసిన తీరు కూడా అదేవిధంగా అద్దం పట్టినట్లు కనబడుతుంది. ప్రాథమిక విద్యావ్యవస్థను, ఎయిడెడ్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి ఆ పాఠశాలను మూత వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యలో సంస్కరణలు తెచ్చామని చెప్పుకుంటున్న వైసిపి యువ నాయకులు మనోజ్‌రెడ్డి పురపాలక పాఠశాలల్లో పదో తరగతి ఫలితాలు ఎందుకు దిగజారాయన్నారు. ఈ ఐదేళ్లలో ఆదోనికి వైకాపా నాయకులు చేసిన అభివృద్ధి ఏంటో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రజలకు అభివృద్ధిపై శంకుస్థాపనలు కాదని ప్రారంభోత్సవాలు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు రాజశేఖర్, నెల్లిబండ రాజశేఖర్, పులి రాజు, ప్రకాష్, శ్యాం పాల్గొన్నారు.

# జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో నిధుల గోల్‌మాల్..!?

- రూ.9 లక్షలు స్టేషనరీ నిధులు సిబ్బంది స్వాహా....
- సచివాలయ సర్వేయర్లకు రావాల్సిన నిధులను మింగిన జిల్లాస్థాయి ఉద్యోగులు
- ఆకార్యాలయంలో మెడికల్, మెటర్నీటి సెలవులు పెడితే ముడుపులు చెల్లించుకోవాల్సిందేనా..?

• వివరాలు 2లో




నంద్యాల, జూన్ 30, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఖర్చులేకుండా భూ హద్దులను ఏర్పరిచేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా శాశ్వతంగా తమ పేరు నిలిచే విధంగా రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే సచివాలయాలు సర్వే సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సర్వేకు చేయాల్సిన సర్వేయర్లకు ఇవ్వాల్సిన స్టేషనరీలో అధికారులు మొత్తం స్వాహా చేసిన సంఘటన చోటుచేసుకుంది. జిల్లా లో మొదటి విడతగా భూ రక్ష, భూ సర్వే పనులను నంద్యాల జిల్లాలోని నంద్యాల డివిజన్‌లో మండలంలోని బిల్లలాపురం, గోస్పాడు మండలం ఎస్ నాగుల వరం, కానాలపల్లె, పాణ్యం మండలం ఎస్ కొత్తూరు, ఉయ్యాలవాడ మండలం కొండుపల్లి, శిరివెళ్ల మండలం గోవిందపల్లె, మహానంది మండలం బసాపురం, డోన్ డివిజన్‌లోని బేతంచెర్ల మండలం అంబాపురం, ఆత్మకూరు డివిజన్ కొత్తపల్లె మండలం నందికుంట, నందికోట్కూరు మండలం కొణిదేల, జూపాడుబంగ్లా మండలం టి లింగాపురం గ్రామాలకు చెందిన సర్వేను పూర్తిచేయాలని అందుకు రాష్ట్ర ల్యాండ్ సర్వే కమిషనర్ సిద్దార్థజైన్ ఉత్తర్వులు ఫైల్‌నం. ఆర్ఇవిఓ5/22021/123/2022 కెఎస్ఇసి-సిఎస్ఎస్ఎల్ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. అందుకుగాను ఈ మండలాలకు సర్వే పూర్తిచేయడానికి రూ.20,85,660లు విడుదల చేశారు ఈనిధులను మొదటి విడతగా రూ.17,19,096లను ఖర్చు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. జాయింట్ కలెక్టరు అధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరగాల్సి ఉంది. ఈనిధులను రీ సర్వే కోసం స్క్వయర్ కిలోమీటరుకు రూ.3500లు ఖర్చుచేయాలని డిఐఎల్ఆర్ఎంపి ఇచ్చిన గైడ్‌లైన్ ప్రకారం పొలం వెరిఫికేషన్, వ్యాల్యుడేషన్, కరక్షన్, హార్డుకాపీ, సాఫ్ట్‌కాపీ, మ్యాప్ పాయింట్ ప్రింటింగ్‌తో పాటు ఇతర ఖర్చు లకు ఈ రూ.3500లు ఖర్చు చేయాలని ఉత్తర్వులు ఉన్నాయి.

**కంచె చేను మేస్తే కాపాడేవారు ఏవరు? ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి అస్కారం లేకుండా పారదర్శకంగా పరిపాలన చేయాలని జిల్లాస్థాయి అధికారులకు అదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధ్వర్యంలో జిల్లాలో అవినీతి లేకుండా ప్రజలకు ఉద్యోగులు సేవలు అందించాలని ఎలాంటి పైసలు వసూలు చేయకుండా చూడాలని జిల్లా అధికారులకు అదేశాలు జారీచేశారు. అయినప్పటికి మేం చేసేటువంటి అవినీతి కలెక్టరు చుస్తారా? అనే భయం కూడ లేకుండా నిధులను స్వాహా చేసిన సంఘటన నంద్యాల జిల్లా సర్వే కార్యాలయంలో, భూ రికార్డులు, సర్వే సహాయ సంచాలకుల కార్యాలయంలో చోటుచేసుకోవడం విశేషం.**

# శ్రీశైలం మల్లన్నను.. దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి



శ్రీశైలంప్రాజెక్టు, జూన్30, ప్రబాతవార్త : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను శుక్రవారం నాడు ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయన సతిసమేతంగా మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా న్నరు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వచ నాలు వల్లించి తీర్ద ప్రసాదాలు అందించారు. తదుపరి ఆలయ ఈఓ ఎస్.లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# మహిళా పోలీసులకు మున్సిపల్ కమీషనర్ సన్మానం



ఆదోని, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు పొందిన మహిళా పోలీసులకు శుక్రవారం కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, చైర్మన్ బోయ శాంతలు శాలువాతో సన్మానించారు. ఈ మేరకు కమీషనర్, చైర్మన్ మున్సిపల్ కౌన్సిల్ హాలులో మాట్లాడుతూ ఆదోనిలో మహిళా పోలీసులుగా విధులు నిర్వహిస్తున్న 24వ వార్డు హైమావతి, 31వ వార్డు జ్యోతిలు మంగళవారం జిల్లాలో రివ్యూ మీటింగ్‌కు హాజరైన డిజిపి రెండు జిల్లాల్లో 21మంది గుర్తిస్తే అందులో అర్బన్‌లో ఇద్దరు మహిళా పోలీసుల సేవలు మెచ్చి ప్రశంసపత్రం, రివార్డు అందించడం హర్షించదగ్గ విషయం మీ సేవలకు ఆదోని మున్సిపాలిటీ తరుపున అభినందిస్తున్నామని కొనియాడారు. ఇలాంటి మరెన్నో ప్రశంసపత్రాలు, అవార్డులు, రివార్డులు ముమ్మందు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసి అనుపమ, మున్సిపల్ సిబ్బంది, అర్బన్ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నియంత్రనపై ప్రత్యేక దృష్టిపెట్టండి-కలెక్టరు

నాడు నేడు పనులను వేగంగా పూర్తి చేయాలి



నంద్యాల, జూన్ 30, ప్రభాతవార్తప్రతినిధి

పల్లెలో నేటికి బాల్యవివాహాలు యదావిదిగా సాగుతునాయని వాటిని నియంత్రణ చేయాలని రాష్ట్ర చీప్ జెక్రటరీ జవహర్‌రెడ్డి అదేశాలు జారీ చేశారని అలాగే నాడు నేడు పనుల్లో వేగము పెంచాలని కలెక్టరు మనజీర జిలాని సామూన్ కోరారు. శుక్రవారము రాష్ట్ర ప్రదాన కార్యదర్శి(సియస్) కార్యాలయము నుండి వివిద శాఖ కార్యాదర్శులతో కలిసి బాల్యవివాహాలు నియంత్రణ, పాఠశాల్లో నాడు నేడు పనులో వేగము పెంచాలని ప్రాదాన్యత భవనాలు. జగనన్న కు చెబుదాము, జగనన్న సురక్ష అ:శాలపై కలెక్టరుజజేసిలో వీడియో కాన్ఫరెన్సుల్లో మాట్లాడారు. దీనిని నంద్యాల జిల్లా కలెక్టరు అదికారులతో కలిసి వీక్షించారు. అనంతరము కలెక్టరు అదికారులతో మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వేగవంతము చేసి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాల్లో చేర్పించేందుకు ప్రత్యేక ధ్రద్ధ పెట్టాలని డిఈఓను అదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న కార్యకర్త, హెల్పర్ల పోస్టుల భర్తీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి తదుపరి చర్యలు తీసుకోవాలని స్త్రీశిశు సంక్షేమ శాక పిడిని కలెక్టరు అదేవించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అలాగే బాల్యవివాహాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవడముతో పాటు వివాహాలలు జరిపే పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు, కూడ నేరస్తులు అవుతాని చెప్పారు. మనబడి నాడునేడు కింద పాఠశాల్లో చేపడుతున్న పనులను వేగముగా పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సిగ్నల అందక పోవడముపై అ ఏరియాలల్లో ఫోర్ జి టవర్స్ ఏర్పాటు సంబందించి వచ్చే శుక్రవారములోగా స్థలము అప్పగించాలని సూచి ంచారు. యన్‌సిడిసిడి సర్వే వంద శాతము పూర్తి చేయలన్నారు. జగనన్నకు చెబుదాము కార్యక్రమంలో అందిన అర్హితేతర వినతులు సంతృప్తి స్థాయి పెంచేలా నాన్యతతో సత్వరం పరిస్కరించాలన్నారు.

# కబ్జా కోరల్లో నంద్యాల.. వక్ఫ్‌బోర్డు భూములు..!

- అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు....
- కౌన్సిల్ సమావేశంలో టిడిపి, వైసీపీ నాయకులు కబ్జా కోరులు మీరంటే..మీరు..అరోపణలు,
- అక్రమంగా నిర్మించిన షాపింగ్‌మాల్‌ను కూల్చాలి.. వైసీపీ, టిడిపి కౌన్సిలర్ల మొర
- వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం

నంద్యాల విద్య, జూన్ 30, ప్రభాతవార్తః ప్రజలకు మేలుచేయాల్సిన పాలకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ మీరు కబ్జా కోరులు, మీరు కబ్జా కోరులు అంటూ కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకొని ప్రజలకు చులకనభావంగా ఏర్పడే విధంగా నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబసాగా, వాడివేడిగా జరిగింది. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో 19 అజెండాలోని అంశాలను కౌన్సిలర్లకు చదివి వినిపించారు. సమావేశానికి టిడిపి కౌన్సిలర్లు, మాబువలి, నాగార్జున, జైనాబి, శ్రీదేవిలు హాజరయ్యారు. వైసీపీ తరుపున నాగినిరెడ్డి, మాజీ చైర్మన్ సులోచనతో పాటు పలువురు హాజరయ్యారు. మొదటగా ఇండిపెండెంట్ సభ్యులు 12వ వార్డు బాలాజీ కాంప్లేక్స్ కౌన్సిలర్ శ్యాంసుదర్‌లాల్ మాట్లాడుతూ అజెండాలోని అంశాలను ప్రస్తావించారు. వాహనాల కొనుగోలుపై ఎన్ని ఉన్నాయి. వాటి వివరాలు లెక్కలతో వచ్చే సమావేశానికి ఉంచాలని కోరారు. కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ వార్డులో కాల్వల పరిస్థితి

2లో



# 'డోన్'లో అభివృద్ధి ఒక 'చరిత్ర'..!

: మూడేళ్ళనాడు మొదలైన పనులు నేడు జనం చెంతకు
: పల్లెల్లో రూ.కోట్లాది అభవృద్ధి పనుల ప్రగతి సంబరాలు
: పల్లెల్లో ప్రారంభాలు...పట్టణంలో అభివృద్ధి పరిశీలనలు
: వైకాపాలో చేరిన కొత్తపల్లిలోని 30 కుటుంబాల సభ్యులు



డోన్, జూన్ 30, ప్రభాతవార్త

మూడేళ్ళకిందట మొదలైన అభివృద్ధి భీజాలు నేడు డోన్ నియోజకవర్గంలో మహావృక్షాలుగా ఎదిగిపోతున్నాయి. పట్టణాలతోపాటు పల్లెల్లో ఆనాడు కోట్లాదిరూపాయల వ్యయంతో మొదలైన అభివృద్ధి పనులు నేడు నిర్మాణదశలను పూర్తి చేసుకుని జనంచెంతకు చేరువవుతున్నాయి. దీంతో ఎక్కడ చూసినా ఏ గ్రామంలోచూసిన అభివృద్ధి పనులు పూర్తికావడంతో ప్రారంభోత్సవాల పరంపర ఇబ్బడి ముబ్బడిగా కొనసాగుతోంది. అభివృద్ధి వరద పట్టణంలో స్పష్టంగా కన్పిస్తుండగా పల్లెల్లోనూ ఇదే పంథా కొనసాగుతోంది. దీంతో డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి 'ఒక చరిత్ర'లా కలకాలం నిలవాలని మంత్రి బుగ్గన ఈ సందర్భంగా ప్రజలకు గుర్తుచేయడం విశేషం. ఈ సందర్భంగా ఆయా ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రగతి పరుగులు పెడుతుందని ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి వెల్లడించారు. శుక్రవారం డోన్‌లోని యు కొత్తపల్లిలో నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. 17.5లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, రూ.40లక్షల వ్యయంతో గ్రామ సచివాలయాలను అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దినట్లు చెప్పారు. కొత్తపల్లి గ్రామకూడలినుంచి ప్రారంభ కార్యక్రమంవరకు మంత్రి బుగ్గనకు గ్రామస్థులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలుకుతూ ఊరేగించారు. బుగ్గన సూచన మేరకు జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డిలు వైఎస్ఆర్ ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రారంభవేడుకకు జ్ఞాపకంగా బుగ్గన ప్రాంగణంలో మొక్కలను నాటారు. గ్రామ సచివాలయాన్ని మంత్రి బుగ్గన నేతృత్వంలో యు కొత్తపల్లి సర్పంచ్

2లో



# మురికికాలువలను శుభ్రం చేయండి సారూ..

: ఆవేధన వ్యక్తం చేస్తున్న పాఠశాల విద్యార్ధులు

**ప్యాపిలి జూన్30(ప్రభాతవార్త):** పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీతిసూత్రాలను వల్లించే అధికారులు మాత్రం ఆచరించడం లేదు. ప్రజలకు చెప్పడానికే తప్ప తాము పాటించాలనే రూల్ లేదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో పరిశుభ్రతను పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యాలయం ముందే అపరిశుభ్రత వాతావరణం ఉందంటే వారి పనితీరును అర్ధం చేసుకోవచ్చు. మురికికాలువలను శుభ్రం చేయండి సారూ అంటూ పాఠశాల విద్యార్ధులు వేడుకుంటున్నారు. ప్యాపిలి మండంలోని వెంగళాంపల్లె గ్రామ సచివాలయం ఆవరణలో ఉన్న పాఠశాలకు వెళ్ళుతున్న విద్యార్ధులు మార్గమద్యలోని పంచాయితీ కార్యాలయం వద్ద ఉన్న చెత్తకుప్పల దుర్గాంధాన్ని భరించలేక ముక్కులు మూసుకుని వెళ్ళుతున్నారు. నిత్యం గ్రామంలో పరిశుభ్రతను పర్యవేక్షించాల్సిన పంచాయితీ అధికారులు ఉండే కార్యాలయం వద్దనే అపరిశుభ్రత వాతావరణం ఉంటే ప్రజలకు వారు ఎటువంటి సందేశాన్ని అందిస్తున్నారో అర్ధం చేసుకోవచ్చు. దీనికి తోడు పాఠశాల ఉన్న సచివాలయ ఆవరణలో వర్షాలు రాకపోయిన నీటిమడుగులను తలపించే విధంగా మురికికాలువలు దర్శనమిస్తున్నాయి. దోమలకు నిలయాలుగా ఉన్న మురికికాలువలను దాటుకుని పాఠశాలకు రావాలంటే విద్యార్ధులకు కత్తిమీదసాములా మారింది. ప్రజలకు నీతిసూత్రాలను, ఆరోగ్యసూ త్రాలు చెప్పే అధికారులు ముందుగా తమ కారా ్యలయ పరిసరాలను పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరారు.

# అంతరాష్ట్ర కిడ్నాపర్ల ముఠా అరెస్టు..!

- బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు
- రూ. 40 లక్షలు నగదు, 4 కార్లు, మూడు సెల్‌ఫోన్లు, కత్తి స్వాధీనం



నంద్యాల క్రైం, జూన్ 30, ప్రభాతవార్తః ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశ్యంతో డబ్బులున్న వ్యక్తి వినాయకరెడ్డిని ఎంచుకొని రెక్కి నిర్వహించడంతో పాటు, కదలికలు గమనించి వినాయకరెడ్డిని అతని కుమారుడు భరత్ కుమార్‌రెడ్డిని కిడ్నాప్ చేసిన అంతరాష్ట్ర కిడ్నాపర్ల ముఠా కర్నాటకు రాష్ట్రానికి చెందిన శ్రీనివాస్, ఖలందర్, అజయ్, విజయ్, భార్గవ్, ప్రభు, ప్రకాష్, జిఎన్ రంజిత్ కుమార్, అనంతపురం జిల్లాకు చెందిన రవికుమార్, రంజిత్‌కుమార్‌లను అరెస్టు చేసి వారినుంచి రూ.40 లక్షల నగదు, 4 కార్లు, 3 సెల్‌ఫోన్లు, కత్తి స్వాధీనం చేసుకున్నటుల జిల్లా ఎసీ ్ప రఘువీర్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రమైన నంద్యాల ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ జి వెంకటరాముడు, డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిఐ ప్రియతమ్‌రెడ్డితో కలిసి విలేఖరుల సమావేశంలో నిందితుల గురించి వివరించారు. జూన్ నెల 7వ తేదిన బనగానపల్లె టౌన్‌కు చెందిన సిహెచ్ నాగిరెడ్డి తన కొడుకు వినాయకరెడ్డి, తన మనువడు భరత్‌కుమార్‌రెడ్డి, డ్రైవర్ సాయినాథ్‌రెడ్డిని గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి రూ.4 కోట్లు డబ్బులు ఇస్తే వదులుతామని బెదిరించారు. కిడ్నాపర్ల గురించి బయటపడిన నాగిరెడ్డి తనకు తెలిసిన వారి వద్ద నుంచి రూ.4 కోట్లు జమచేసుకొని తమ మేనల్లుడు శంకర్‌రెడ్డి ద్వారా రెండు విడతలుగా అనంతపురం జిల్లా చెన్నెకొత్తపల్లి వద్ద కర్నాటక రాష్ట్రం కోలార్ జిల్లా వద్ద కిడ్నాపర్లకు రూ.4 కోట్లు ఇచ్చి కిడ్నాపర్స్ నుంచి తన వాళ్ళను విడిచిపెట్టలేదని బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకొని వేగవంతం చేశారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో బెతంచెర్ల సిఐ ప్రియతమ్‌రెడ్డి, ఎస్ఐ శివశంకర్‌నాయక్, ప్యాపిలి ఎస్ఐ సిఎం రాకేష్, ఎస్ఐ నరేష్, జగదీష్‌రెడ్డి, డి రమేష్‌రెడ్డి, ఎస్‌బిఎస్ఐ హరినాద్‌రెడ్డి సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి కిడ్నాపర్ల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనంపురం, బాగేపల్లి, చిక్‌బల్లాపూర్, బెంగుళూరు, కోలార్, మైసూర్, తూముర్కర్ మొదలగు ప్రదేశాల్లో కిడ్నాపర్ల కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా రాబడిన సమాచారం మేరకు గుత్తి మండలం బాట సుకులమ్మ గుడి వద్ద సురేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తాము నేరం చేశామని ఒప్పుకున్నారు. పర్లు ఉండగా అరెస్టు చేశామని తెలిపారు. ఈక్రమంలో ముద్దాయిలను అరెస్టు చేసే క్రమంలో సిఐలను, ఎస్ఐలను సిబ్బంది, హోంగార్డులను ఎస్పీ అభినందించారు.

# జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో నిధుల గోల్‌మాల్..?

(మొదటి పేజీ తరువాయి ) :
అయితే స్టేషనరీకి వచ్చిన సొమ్ము సుమారు రూ.9 లక్షల నిధులు కిందిస్థాయి సిబ్బందికి ఇవ్వకుండా స్వాహా చేశారన్న ఆరోపణలు వినిపించాయి. ఇందులో ఉన్నతాధికారుల పాత్ర ఏమైనా ఉందా అన్న సందేహాలు కిందిస్థాయి సిబ్బందికి కలుగుతుండడం విశేషం. అయితే గ్రామీణ సచివాలయ సర్వేయర్లకు పెన్సిళ్లు, స్కేల్స్, పెన్నులు తదితర సామాగ్రి స్టేషనరీ కొనుగోలుకు నిధులు ఇవ్వాల్సి ఉంది. కానీ జిల్లాస్థాయి కార్యాలయంలో పనిచేసే ఒక సీనియర్ అధికారి, మరోక సిబ్బంది కలిసి ఈ నిధులను కిందిస్థాయి వారికి ఇవ్వకుండా స్వాహా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయాన్ని ప్రభాతవార్త గ్రామీణ ప్రాంతాల సచివాలయ సర్వేయర్లను వివరణ అడగ్గా మాకు ఇంతవరకు జిల్లాస్థాయి నుంచి ఒక్కపైసా నిధులు ఇవ్వలేదని స్టేషనరీ కొనుగోలు చేసినట్లుగా అకనాలెడ్జిమెంట్ (రసీదు) సంతకాలు చేసి ఇవ్వాలని కిందిస్థాయి సిబ్బందిని అనధికారికంగా బెదిరించే దోరణిలో ఫోన్ల ద్వారా బెదిరిస్తున్నారన్న ఆరోపణలు ప్రభాతవార్తకు వివిరించారు. ఈవిషయంపై జిల్లాస్థాయి సహాయ సంచాలకుల జిల్లా సర్వే భూ రికార్డుల అధికారి హరికృష్ణను ప్రభాతవార్త వివరణ అడగ్గా మీకు కావాల్సిన సమాచారాన్ని సూపరింటెండెంట్‌తో అడిగి ఇప్పించుకోవాలని తెలపడంతో పలుమార్లు వెళ్లినప్పటికి సమాచారం ఇవ్వలేదు. సూపరింటెండెంట్ సమాచారం ప్రభాతవార్త అడిగినప్పటికి ఇవ్వకపోవడంలో వున్న అంతర్యమేమో అధికారులకే తెలియాలి. స్టేషనరీ నిధులపై పలు డివిజన్‌స్థాయి అధికారులు అడగ్గా వారికి కల్లిబొల్లిమాటలు చెబుతూ విషయాన్ని దాటవేస్తున్నారు. ఈనిధుల విషయంపై కార్యాలయంలో సిబ్బంది ఒకరినొకరు గుసగుసలాడుకోవడం చర్చినీయాశంగా మారింది. ఆకార్యాలయంలో పనిచేసే సిబ్బంది అకస్మికంగా మెటర్నిటి మెడికల్ లీవ్ పెడితే వచ్చిన తరువాత బిల్లు చేయించుకోవాలంటే ముడుపులు ఇచ్చి చేయి తడపాల్సిందేనన్న ఆరోపణలు

## కబ్జా కోరల్లో నంద్యాల.. వక్ఫ్‌బోర్డు భూములు..!

(మొదటి పేజీ తరువాయి ) :
దారుణంగా ఉందని కొళాయికి తాగునీరు రోజుమార్చి రోజు వస్తున్నాయని విమర్శించారు. మాజీ చైర్మన్ సులోచన మాట్లాడుతూ సాల్వేన్సి సర్టిఫికెట్ ఇవ్వకుండా అద్దె భవనాలను కంటిన్యూ చేయడం సరికాదని ఈ అంశాన్ని వచ్చే సమావేశానికి వాయిదా వేయాలని పేర్కొన్నారు. కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. కమిషనరు రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే అధికారులు వ్యవహారిస్తారని పేర్కొన్నారు. అనంతరం టిడిపి కౌన్సిలర్ మాబు వలి, వైసీపీ కౌన్సిలర్ షాదిక్, సలాముల్లా, సలీం, తదితరులు నూనెపల్లె, జామియా మసీదు వక్ఫ్‌బోర్డు భూముల్లో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు స్లాబ్ నిర్మాణం సాయంత్రం వరకు అధికారులు ఆపివేశారు. అర్ధరాత్రి అందరు పడుకున్న సమయంలో స్లాబ్ వేశారు. దీంతో వక్ఫ్‌బోర్డు భూముల్లో మీరు కబ్జాదారులు టిడిపి వారు అంటే మీరే కబ్జాదారులు ఇక్రా స్కూల్ వక్ఫ్‌బోర్డు స్థలంలో ఉన్నప్పటికి కోర్టు వారు ఇచ్చిన అదేశాలు కూడ టిడిపి వారు అడ్డుకున్నారని విమర్శించారు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. సభలో వైసీపీ 10 మంది కౌన్సిలర్లు టిడిపి సభ్యులు మాబువలిపై వాగ్వివాదానికి దిగారు. చివరికి కో-అప్షన్ సభ్యులు సలాముల్లా మరికొంతమంది ముస్లీం కౌన్సిలర్లు వక్ఫ్‌బోర్డు భూముల్లో నిర్మించిన కాంప్లెక్స్ పడగొట్టాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులుకోరారు. టిడిపి, వైసీపీ సభ్యులు భవనాన్ని కూలగొట్టడంతో ఇద్దరు ఏకీభవించడం విశేషం.

## 'డోన్'లో అభివృద్ధి ఒక 'చరిత్ర'..!

(మొదటి పేజీ తరువాయి ) :
శ్రీవిద్య ప్రారంభించారు. వైద్య కేంద్రం, సచివాలయం సమీపంలోని రైతు బరోసా కేంద్రంలో బుగ్గన ప్రజలనుంచి పలు వినతులను స్వీకరించి అక్కడికక్కడే కొన్నింటిని పరిష్కరించారు. అనంతరం రైతులకు రాయితీపై అందించే విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను పంపిణీచేసారు.

**పార్టీలో చేరిన 30 కుటుంబాలు:** యు కొత్తపల్లికి చెందిన 30 కుటుంబాలు గ్రామానికి చెందిన కో ఆప్షన్ మెంబర్ హుస్సేన్, సర్పంచ్ శ్రీ విద్యాభద్రీల ఆద్వర్యంలో మంత్రి బుగ్గన సమక్షంలో వైకాపాలో చేరారు. వారందరికి పార్టీ కండువాలను కప్పి మంత్రి బుగ్గన పార్టీలోకి ఆహ్వానించారు. బుగ్గన చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలతో ఆకర్షితులమై వైకాపాలో చేరుతున్నట్లు వారు ఈ సందర్భంగా చెప్పారు. బుగ్గన విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని, వచ్చేది జగన్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వారు కొనియాడారు.

**అభివృద్ధిపనుల పరిశీలన:** కొత్తపల్లి కార్యక్రమం అనంతరం డోన్ సమీపంలోని రుద్రాక్షగుట్టలో జరుగుతున్న వంద పడకల ఆస్పత్రి భవనాల నిర్మాణాల పనులను బుగ్గన పరిశీలించారు. అన్ని కలిసివస్తే డోన్ ఆస్పత్రి రాష్ట్రంలోనే ఒక మోడల్ ఆస్పత్రిగా మారుతుందని ఆయన స్పష్టం చేసారు. సమయం నిర్దేశించుకుని త్వరలోనే పనులు పూర్తి చేయాలని సంబందిత అధికారులను కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలను ఆయన పరిశీలిస్తూ పలు సూచనలు చేసాకు, అదేవిదంగా ఆస్పత్రి పక్కనే నిర్మిస్తున్న బిసి రెసిడెన్సియల్ స్కూల్ భవనాలకు సంబందిచిన మ్యాప్‌ను, పనులను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, కొత్తపల్లి సర్పంచ్ శ్రీవిద్య, కొఆప్షన్ మెంబర్ హుస్సేన్, ఆర్‌డిఓ వెంకటరెడ్డి, గ్రామప్రజలు, పాల్గొన్నారు.

**బుగ్గనను కలిసిన పట్టణ నేతలు:** ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు ముందు డోన్‌లోని బుగ్గన స్వగృహంలో పట్టణానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షను నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ ఛైర్మన్ కోట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, వైకాపా సోషియల్ మీడియా కన్వీనర్ టిఇ దినేష్‌గౌడ్, పార్టీ నాయకులు ఆర్‌యి రాజవర్దన్, పాతపేట కురుకుంద హరిప్రకాష్, బిసి విభాగం జిల్లా అద్యక్షులు పోస్ట్ ప్రసాద్, కౌన్సిలర్లు రైల్వే నాగేంద్ర, దారా హరినాథరెడ్డి, ఆర్టిస్ట్ రమణ, అశోక్, కొత్తబురుజు హుస్సేన్, ఎద్దుపెంట వెంకటేష్, కొండపేట డీలర్ క్రిష్ణ, దినేష్ యూత్ మహేంద్రనాయుడు ఆయా గ్రామాల నాయకులు కొత్తకొట శ్రీనివాసులు, పెద్దపూజర్ల కమతం భాస్కర్‌రెడ్డి, ప్యాపిలి ఉపసర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, బేతంచెర్ల లక్ష్మిరెడ్డి, మల్యాల భాస్కర్‌రెడ్డి, గార్లదిన్నె సీమ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెరూరల్,జూన్30,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన మధుసూదన ఆచారి మాతృమూర్తి పద్మావతి(75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మృతురాలి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చెన్నకేశవ స్వామికి విశేష పూజలు

ఆలూరు రూరల్,జూన్ 30,ప్రభాతవార్త

మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామికి తొలి ఏకాదశి రోజు నుండి ఐదురోజుల పాటు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. రుక్మిణీ పాండురంగ హరివితల శ్రీ స్వస్తి శ్రీ శుభకృత్ నామం ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా రుక్మిణీ పాండురంగ స్వామి సన్నిదానంలో సప్తమి నుండి ఐదురోజులు గ్రామంలో సగర సంకీర్తన కార్యక్రమం జరుగనున్నట్లు తెలిపారు. శుక్రవారం చెన్నకేశవ స్వామికి పంచామృతాభిషేకం,108సార్లు హనుమాన్ చాలిసా ఏకాహారము అఖండ హరేరామ నామ సంకీర్తన జరిగినట్లు తెలిపారు. ద్వాదశి రోజున హోమం,పూర్ణాహుతి,మహామంగళారతి తీర్థప్రసాదాల వితరణ ఉంటుందన్నారు. విచ్చేసిన భక్తులకు ఐదురోజుల పాటు అన్నదాన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ శ్రీ సీతారామ మారుతి భజన మండలి మరియు భక్తుల సమక్షంలో జరుగునని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం

హొళగుంద,జూన్ 30,ప్రభాతవార్త

హొళగుంద మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరత ఏర్పడడంతో దాదాపు 100మంది విద్యార్థులకు భోజనం లేదని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్,టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జునలు మండిపడ్డారు. విద్యార్థి నాయకులకు అందిన సమాచారం మేరకు శుక్రవారం పాఠశాలకు ఏఐఎస్ఎఫ్,టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలకు చేరుకుని విద్యార్థులను కలిసి సమస్య అడుగగా దాదాపు 100మందికి పైగా విద్యార్థులు మాకు భోజనం లేదు పాఠశాలలో సరైన సదుపాయాలు కూడా లేవన్నారు. ఉడికీ ఉడకని అన్నం..నీళ్ల సాంబార్, నాణ్యత లేని కోడిగుడ్డుతో ప్రతిరోజు తిప్పలు తప్పడం లేదన్నారు. అలాగే తాగునీరు కూడా లేదన్నారు. గతి లేక రోజు ఈ భోజనాన్ని తింటున్నామని విద్యార్థులు చెప్పడం జరిగింది. ఈ విషయమై విద్యార్థి సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరగా మేము పిల్లలకు సరిపడ్డ భోజనాన్ని ఇచ్చామని ఇంకోసారి పొరపాటు జరుగకుండ చూసుకుంటామని విద్యార్థి సంఘాల నాయకులతో నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టిఎన్ఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు సురేష్‌శెట్టి,విద్యార్థి సంఘాల నాయకులు అమీర్,మల్లి,టిడిపి దిద్ది తిక్కస్వామి పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో అధిక దిగుబడులు

**వెల్దుర్తి,జూన్30,ప్రభాతవార్త :** మండలంలోని ఖరీఫ్2022లో ప్రత్తి,వేరుశనగ,ఎల్లి,జొన్న సాగుచేసిన రైతులకు ఉచిత పంటల భీమా మంజూరు అయినట్లు మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష తెలిపారు. మండలంలోని కలుగోట్ల గ్రామంలోని ఆర్‌బికెలో ప్రదర్శనగా బోర్డుపై అతికించిన పంటల భీమా జాబితాను ఏఓ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మీ గ్రామాల్లోని ఆర్‌బికెలలో పంటల భీమా మంజూరు అయిన జాబితాను అతికించారన్నారు. ఆయా గ్రామాల రైతులు వెళ్లి చూసుకోవాలని సూచించారు. ఈ జాబితాల్లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని ఏఓ రైతులతో అన్నారు. అదేవిధంగా వెల్దుర్తి ఆర్‌బికెలో మండలంలోని రామళ్లకోట,వెల్దుర్తి గ్రామాలకు చెందిన 5గురు రైతులకు ఆముదం ఐసిహెచ్-5,కంది ఎల్‌ఆర్‌జి 471,ఎఆర్‌జి105 రకాలను కృషి విజ్ఞాన కేంద్రం వనవాసి వారు ఏఓ అక్బర్‌బాషతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ అక్బర్‌బాష,కెవికె బనవాసి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.శ్రీమతి సుజాతమ్మ,శాస్త్రవేత్తలు డాక్టర్.ఎం.నిరంజన్‌రెడ్డి,డాక్టర్.శ్రీ చందన,ఆర్‌బికె సిబ్బంది ప్రమీలారెడ్డి,సాంబశివుడు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడిగా బిటి నాయుడు ఎంపికపై హర్షం

**తుగ్గలి,జూన్ 30,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడిగా బిటి నాయుడిని ఎంపిక చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ పార్టీ వాల్మీకి నేతలు,సంఘాల నాయకులు కృష్ణ,గుంత తిరుపాలు,బొగ్గు సుధాకర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రజల మనిషి అయిన బిటి నాయుడు పనితనాన్ని గుర్తించిన టిడిపి పార్టీ నాయకులు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం హర్షించదగ్గ విషయమని వారి ఆనందాన్ని తెలియజేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**సూగూరు(మంత్రాలయం),జూన్ 30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని తహశిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సూగూరు,చిలకలడోణ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను సచివాలయాల ద్వారా ఉచితంగా పొందవచ్చాన్నారు. వీటికి ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు. కుల,ఆదాయ ధృవపత్రాలు,పొలాల 1బి,అడంగల్ తదితర సేవలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. కాబట్టి ప్రజలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మణిమంజరి,డిటి సరసస్వతి,ఈఓఆర్‌డి ప్రభావతి,విఆర్‌ఓ శ్వేత,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో విఆర్‌ఓ మృతి

**పత్తికొండ,జూన్ 30,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణ విఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న మాల సుధాకర్(45) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. తన కుమారుడిని తిరుపతిలోని కాలేజీలో చేర్పించేందుకు వెళ్లగా అక్కడ శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో అక్కడే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విఆర్‌ఓ మృతిచెందడంతో పలువురు సంతాపం తెలిపారు.

## సెమిస్టర్ ఎగ్జామ్ వాళ్లతో పాటు ఇయర్ ఎండ్ వాళ్లకు ఎగ్జామ్స్ నిర్వహించాలి

**ఆదోని రూరల్,జూన్ 30,ప్రభాతవార్త :** సెమిస్టర్ ఎగ్జామ్ వాళ్లతో పాటు ఇయర్ ఎండ్ వాళ్లకు కూడా సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహించాలని లేకపోతే డిగ్రీ పూర్తి చెయ్యక చాలామంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగులుతారని డిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు,ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్‌లు అన్నారు. శుక్రవారం డిఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ ఇయర్ ఎండ్ సెమిస్టర్ 2016 నుండి 2019వరకు ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులకు మాత్రమే సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహించారని అలాగే ఎక్కువ సబ్జెక్టులు ఉన్న వాళ్లకు కూడా మరోసారి ఎగ్జామ్స్ నిర్వహించాలన్నారు. ఇప్పటికైన రాయలసీమ యూనివర్సిటీ అధికారులు విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఇయర్ ఎండ్ సెమిస్టర్ వాళ్లకు మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న,మారుతి,అరవింద్,రవిశంకర్,కృష్ణ,మురళి తదితరులున్నారు.

## సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన బిల్లులు తగ్గించాలి

– సిపిఐ కార్యదర్శి మజీద్

**పగిడ్యాల, జూన్ 30,ప్రభాతవార్త :** విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన కరెంటు బిల్లులు తగ్గించాలనీ సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్,ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. స్థానిక విద్యుత్ కేంద్రమైన పగిడ్యాలలో శుక్రవారం లైన్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికి వరకు గత ప్రభుత్వాలు రెండేళ్లకు మూడేళ్లకు కరెంటు చార్జీలు పెంచేవారనీ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మోడీ అదేశాలమేరకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతినెల వంటగ్యాస్ లాగానే కరెంట్ చార్జీలు పెంచడానికిఅదేశాలు ఇచ్చారని కరెంటు బిల్లులేకుండా ఫిక్స్ చార్జీలు కస్టమర్ కేర్ చార్జీలు ఎక్కువయ్యాయన్నారు. ప్రపంచంలోకరెంటు చార్జీలు పూర్తిగా తగ్గాయనీ కరెంటు చార్జీలు తగ్గించాలి అయినా తగ్గించకుండా ఎందుకు పెంచుతున్నారని వారు ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనీ లేనిపక్షంలో భవిషత్తులో సిపిఐ పార్టీ అధ్వర్యంలో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాంద్‌భాష, ముర్తుజావలి, అచ్చన్న, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు గుర్తింపు ఇచ్చింది టిడిపియే

**కర్నూలు న్యూసిటి, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బిసిలకు గుర్తింపు ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు బిటి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్‌లు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిటి నాయుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తమను జిల్లా పార్లమెంటు అధ్యక్షులుగాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమించినందుక ధన్యవాదలు తెలియజేస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బిసిలకు తెలుగుదేశం గుర్తింపు ఇస్తుంది అనడానికి నిదర్శనం తమకు అందిన పదవులే అన్నారు. తమ పేర్లను ఏకగ్రీవంగా సమ్మతి ంచేందుకు కృషిచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పార్టీ పెద్దలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా అందరి సహకారంతో రాబోయే ఎన్నికల్లో గెలిపించేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో బిసిలకు ఎలాంటి ప్రాధాన్యత లేదని తూతుమంత్రంగా కార్పొరేషన్‌పదవులు ఇచ్చి నిధులు లేకుండాచేసి ఉత్సవమూర్తులుగా మార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంపీ కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేస్తే దిక్కులేదని ఇక సామాన్య ప్రజలకు ఏవిధంగా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు కే నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, దాశెట్టి శ్రీనివాసులు, కె జగదీష్, మహేష్‌నాయుడు, ప్రభాకర్‌యాదవ్, తదిరతులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుడికి రూ.20.72 లక్షల ఆదాయం

**పాణ్యం, జూన్ 30, ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొత్తురు సుబ్రమణ్యేశ్వరస్వామికి రూ.20.72 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈలెక్కింపులో 6 గ్రాముల బంగారం, కేజి వెండి వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొత్తూరు గ్రామ ప్రజలు కృష్ణారెడ్డి, శివరామిరెడ్డి, వీరయ్య, సుబ్బారెడ్డి, నంద్యాల దేవసేవా సంఘ వారు బంగారయ్య, నందివర్గం బ్యాంకు మేనేజర్, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్‌చార్జీల పెంపును నిరసిస్తు ధర్నా

**నంద్యాల టెక్కె, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్ చార్జీలను పెంచడాన్ని నిరసిస్తు సిపిఐ, సిపిఎం అధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సర్‌చార్జీలు, ట్రూఅప్ చార్జీలు అంటూ ప్రజలపై భారాలు మోపుతూ ఇష్టానుసారంగా చార్జీలు పెంచడాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలని వారు కోరారు. ప్రభుత్వం చార్జీలను ఉపసంహారించుకోకపోతే అందోళన మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేవారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు తోట మద్దులు, లక్ష్మణ్, నాగరాజు, పుల్ల నరసింహ, కె ఎండి గౌస్, వెంకటలింగం, వీరసేన, శివ, పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించాలి

–షెడ్యూల్ విడుదల చేసిన ఎంపిడిఓ

**నంద్యాల విద్య, జూన్ 30, ప్రభాతవార్త:** జగనన్న సురక్ష పథకంలో భాగంగా పేద ప్రజలందరికి అవసరమైన వారికి ఇళ్ళపట్టాలు, రేషన్‌కార్డులు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల పంపిణి కోసం ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా నిర్ణయించి వాటి ప్రకారం షెడ్యూల్ విడుదల చేసినట్లు నంద్యాల ఎంపిడిఓ సుగుణశ్రీ తెలిపారు. నంద్యాల తహశీల్దార్ శ్రీనివాసులు, ఇఓపిఆర్డీ మహిధర్‌రెడ్డి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ యుగంధర్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ రమాదేవి అడ్మిస్ట్రేటివ్ అధికారి అధ్వర్యంలో రెండు టీమ్‌లుగా ఏర్పడి గ్రామ సభల ద్వారా సమస్యలను పరిస్కరించాలని సూచించారు. 1వ తేది కానాల, చాపిరేవుల, 4వ తేది కానాల 2, సచివాలయం, భీమవరం సచివాలయంలో 6వ తేది చాబోలు బిల్లలాపురం, 11వ తేది అయ్యల్లూరు 1 సచివాలయం, పుసులూరు, 13న అయ్యల్లూరు 2 సచివాలయం, మిట్నాల, 15న పెద్ద కొట్టాల, పాండురంగాపుర,ం 18న పోలూరు, కొత్లపల్లె 1వ సచివాలయం, 20న రాయమాల్పురం, కొత్లపల్లె సచివాలయం 2, 22న పుల్లిమద్ది సచివాలయంలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన వారందరికి కొత్తరేషన్‌కార్డులు, రేషన్‌కార్డుల విభజన, రేషన్‌కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు మార్పులు చేర్పులు, కుల, ఆదాయ ధృవపత్రాలు, ఉచితంగా అందజేస్తామని ఆమె తెలిపారు. ఈఅవకాశాన్ని అయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సకాలంలో ఇంటినిర్మాణాలను పూర్తిచేయాలి

**పగిడ్యాల, జూన్ 30,ప్రభాతవార్త :** ఇంటినిర్మాణాలను సకాలంలో పూర్తిచేయాలనీ హౌసింగ్ ఎఈ శ్రీనాథ్ అన్నారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో శుక్రవారం ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కావున లబ్దిదారులు ఇంటి నిర్మాణాలను పూర్తిచేసుకోవాలనీ హౌసింగ్ ఎఈ శ్రీనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి పార్టీ పదవులు ఇవ్వడం సంతోషం

మద్దికెర,జూన్ 30,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే పార్టీ పదవులు ఇవ్వడం ఎంతో సంతోషకరమని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పెరవలి రామాంజనేయులు,టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిటి నాయుడుకి జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వడం స ంతోషకరమన్నారు. పార్టీ కోసం కష్టపడే ఉన్న వ్యక్తులు ఎంత మూలకు ఉన్నా ముందుకు తెచ్చేది ఒక్క టిడిపి పార్టీనేనని అన్నారు. ఏ పార్టీలో దక్కని గౌరవం ఒక్క తెదేపాతోనే దక్కుతుందని త్వరలో సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని ప్రస్తుతం నిత్యావసర వస్తువులు, కరెంటు చార్జీలు ఆకాశాన్ని తాకే విధంగా ఉన్నాయని ప్రజలందరు తెలుసుకుంటున్నారన్నారు.

## అంగన్‌వాడిని మరమత్తులు చేయండి

ఆదోని రూరల్,జూన్ 30,ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నహరివాణం గ్రామంలో అంగన్‌వాడి కేంద్రం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే మరమత్తులు చేపట్టాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిక్కప్ప,డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చిరంజీవిలు అన్నారు. శుక్రవారం డివైఎఫ్ఐ,కెవిపిఎస్ ఆద్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కాలనీలో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో కింద వేసిన నల్లబండలు అన్ని లేచిపోవడంతో శిథిలావస్థకు చేరుకుందని చిన్నపిల్లలు కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. పిల్లలు అటు ఇటు నడిచేటప్పుడు ఆ బండలు తగిలి పిల్లలకు దెబ్బలు తగులుతున్నాయన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**దేవనకొండ,జూన్ 30,ప్రభాతవార్త :** ఉమ్మడి వామపక్షాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు సిపిఐ-సిపిఎం పార్టీలు దేవనకొండ టర్నింగ్‌లో ఉన్న విద్యుత్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటి శెట్టి,బి వీరశేఖర్‌లు హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పెంచినటువంటి కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే నిత్యావసర సరుకులు,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కానీ రాష్ట్రంలో సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు,విద్యుత్ చార్జీలు 8సార్లు పెంచి ప్రజలపై భారాలు మోపుతూ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. కావున పెంచినటువంటి విద్యుత్ సర్ చార్జీలు,కరెంటు బిల్లులను తగ్గించకపోతే పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. సిపిఐ-సిపిఎం మండల నాయకులు యూసుఫ్,అశోక్,భాష, సుల్తాన్, దస్తగిరి,రమేష్,శ్రీనివాసులు,రషీద్,నాగరాజు, బడేసాహెబ్,మధు,మేకల దస్తగిరి,రాఘవేంద్ర తదితరులున్నారు.

## '3న గురు పౌర్ణిమ వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు'

కొలిమిగుండ్ల, జూన్ 30, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో వెలసిన శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో జులై-3న గురు పౌర్ణిమ వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ రిటైడ్ డైరెక్టర్, శ్రీషిరిడీ సాయి సేవా ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డా.విడి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా 3న సోమవారం ఉదయం నుండే బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ విడి రామక్రిష్ణ తెలిపారు. మరోవైపు వివిధ గ్రామాలకు చెందిన భజన బృందాలు ఆలయ ఆవరణంలో భజనలు నిర్వహిస్తారని అన్నారు. రాత్రికి షష్టమాంకాలు పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కళాకారులు ఈ నాటక ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. అంతకు ముందు సాయంత్రం హైదరాబాదుకు చెందిన ప్రముఖ గాయకుడు అరవ రవీంద్రబాబు ప్రత్యేక పాటలు, గజల్స్ కార్యక్రమం వుంటుందన్నారను. అనంతరం తాడిపత్రి ఘంటశాల గానసభ వారిచే చక్కని అర్కెస్ట్రాతో సంగీత కార్యక్రమం, భక్తి గానామృతం, పాటల పోటీలు నిర్వహించనున్నారు. నాటక ప్రదర్శనతో పాటు పడకసీను, మాయల్ ఫకీర్ నాటకం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## పంట భీమా జాబితా ప్రదర్శన

మద్దికెర,జూన్ 30,ప్రభాతవార్త

మద్దికెర మండలంలో 2022లో ఖరీఫ్‌కు సంబంధించి పంట భీమా జాబితాను మండల వ్యవసాయ అధికారి రవికుమార్,ఆర్‌బికె సిబ్బంది జాకీర్, ఆనంద్,అనంతరాజులు వివిధ రైతుభరోసా కేంద్రం నందు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో 3200మంది రైతులకు సంబంధించి సందేహాలు ఏమైన ఉన్నట్లయితే వ్యవసాయాధికారులను కలవాలని తెలిపారు.

## విద్యుత్ చార్జీల దోపిడీ,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిద్దాం

పెద్దకడుబూరు,జూన్ 30,ప్రభాతవార్త

విద్యుత్ చార్జీల దోపిడీ,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిద్దామని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్,సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్నలు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడుబూరు సబ్‌స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల భారం,స్మార్ట్ మీటర్ల పేరుతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వాడుకున్న విద్యుత్ కంటే ఎడాపెడా పలురకాలు అదనపు పన్నులు బనాయించడం వలన కరెంటు నెల బిల్లు చూస్తేనే షాక్ కొడుతుందన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల ఏఈ నాగేంద్రకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవదాస్,కుమ్మరి చంద్ర,శివ,హనుమంతు, మదర్‌సాబ్,బసవరాజు, సునీల్, పంపాపతి,సరాచ్ పటేల్ తదితరులున్నారు.

## 'విద్యుత్ చార్జీల పెంపు నిరసిస్తూ ధర్నా..'

కొలిమిగుండ్ల, జూన్ 30, ప్రభాతవార్త :

మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ సిపిఎం నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా నాయకులు బాలక్రిష్ణ, కుళ్లాయిస్వామి, మండల నాయకులు సూర్య నారాయణ, రామక్రిష్ణ, వెంకటయ్య తదితరులు కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఇ ప్రసన్న అంజనేయులుకు వినతిపత్రం సమర్పించారు.

## మొక్కజొన్న పంట నష్టపరిహారం మంజూరు

**కొత్తపల్లి,జూన్ 30,ప్రభాతవార్త:** గత ఏడాది కొత్తపల్లి మండల పరిధిలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన మొక్కజొన్న పంట దిగుబడులు రాక పోయిన రైతులకు భీమా పరిహారం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 4496 మంది రైతులకు గాను రూ.1,24,46,741లు మంజూరు చేసినట్లుగా మండల వ్యవసాయశాఖ అధికారి మహేష్ తెలిపారు. మంజూరు అయిన రైతుల జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరిగిందని, ఏమైనా అభ్యంతరాలు వుంటే జూలై నెల 4వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మోటర్లకు మీటర్లు,స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలి

**ఆలూరు,జూన్ 30,ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా మోటర్లకు మీటర్లు,స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వామపక్షాల ఆద్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ డిఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకుముందు వామపక్షాల ఆద్వర్యంలో గెస్ట్‌హౌస్ నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా నినాదాలతో వెళ్లారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలన్నారు. సిఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక ప్రజలపై విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచాడని మండిపడ్డారు. ఒకవైపు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ట్రూ ఆప్,అదనపు చార్జీలు అంటూ విద్యుత్ చార్జీలను రోజురోజుకు పెంచుతున్నాడన్నారు. నిరుపేద ప్రజలు రోజంతా కూలీ చేస్తే పూట గడవని వారు వందలు,వేలలో ఉన్నారని వారు విద్యుత్ చార్జీలు కట్టాలంటే షాక్ తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యతిరేకంగా మోటర్లకు మీటర్లు,స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ నాయకులు కృష్ణ,ఈశ్వర్‌గౌడ్,ఈరన్న,మైనా,గోవర్ధన్,విఠల్,వీరేష్, రామాంజనేయులు,మునిస్వామి,రాజు తదితరులున్నారు.

## గుండ్లకొండలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ,జూన్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన 6సం॥ల బాలికకు డెంగ్యూ జ్వరం సోకడంతో బాలిక ఇంటి చుట్టుపక్కల పరిసరాలలో దోమల నివారణకు మందును పిచికారి చేయించామన్నారు. అలాగే ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా సీజన్లలో వచ్చు వ్యాధులు గూర్చి అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణులకు..ఎస్ఎస్‌వి ఆధ్వర్యంలో ప్రతిభా బహుమతులు అందజేత

**హొళగుంద,జూన్ 30,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎస్ఎస్‌వి ఆద్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన అన్ని పాఠశాలల మొదటి మరియు రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎస్ఎస్‌వి ప్రతిభా బహుమతుల ప్రధాన కార్యక్రమం యువ నాయకులు ఎస్‌కె గిరి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓ-1 ఈరన్న,ఎంఈఓ-2 జగన్నాథ్ మరియు ఉన్నత పాఠశాల చైర్మన్ సిద్దప్ప అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,కెజిబివి పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు కూడా ఇష్టంతో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని చదవాలన్నారు. ప్రతిఒక్క విద్యార్థి కూడా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఎంఈఓలు,ఉపాధ్యాయులు,పాఠశాల చైర్మన్,పాఠశాల కమిటీ సభ్యుల చేతుల మీదుగా హొళగుంద,హెబ్బటం, గజ్జహళ్లి,ఎల్లార్తి,ఇంగళదహాల్ పాఠశాలల విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్ఎండి నజీర్ అహ్మద్,ఎల్లార్తి శివశంకర్‌రెడ్డి,ఎస్ఎస్‌వి షబ్బీర్,సీనియర్ ఉపాధ్యాయులు కబీర్,పాఠశాల చైర్మన్ సిద్దప్ప,కమిటీ సభ్యులు మంగన్న,వెంకటేష్,చంద్రశేఖర్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులుమల్లికార్జున, తల్లిదండ్రులు కెజిబివి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మసీదు స్థలాన్ని అక్రమించిన ఘనుడు

**: అక్రమంగా ఇంటి నిర్మాణం : పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేసిన ముస్లీంలు**



**ప్యాపిలి జూన్30(ప్రభాతవార్త):** కవితకు కాదేది కనర్హం అన్న విధంగా కబ్జాలకు ఏ స్థలమైన ఒకటే అన్నరీతిలో అక్ర మార్కులు చెలరేగిపోతున్నారు. ముస్లీంల ప్రార్ధన మంది రమైన మసీదు స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమిం చుకుని ఎటువంటి అనుమతులు లేకుండనే ఇంటిని నిర్మిస్తున్న సంఘటన ప్యాపిలి పట్టణంలో చోటుచేసు కుంది. పట్టణంలోని జామియామసీదు స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్నారని శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో మసీదు కమిటి సభ్యులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లీంలు మాట్లాడుతూ మసీదు స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండనే ఇంటిని నిర్మిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకో వాలని కోరారు. పట్టణానికి చెందిన ఒక ఆర్యవైశ్యుడు మసీదు స్థలంలో దౌర్జన్యంగా ఇంటిని నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి అనుమతుల కోసం తమవద్దకు ఎవ్వరు రాలేదని పంచాయితీ కార్యదర్శి శివకు మార్‌గౌడు తెలిపారు. అక్రమంగా మసీదు స్థలంలో ఇంటి ని నిర్మిస్తున్న వ్యక్తిపై కేసును నమోదు చేసి అక్రమంగా నిర్మిస్తున్న ఇంటికి తోలగించాలని ముస్లీంలు కోరారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యం




**నంద్యాల క్రైం, జూన్ 30, ప్రభాతవార్త:** పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుం దని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. సిబ్బంది సక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన పోలీస్ కార్యాలయంలో పోలీ సులకు గ్రీవేన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో అయా విభాగాల్లో విధులు నిర్వహి స్తున్న సిబ్బంది మిచువల్ ట్రాన్స్‌ఫర్స్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్టు బదిలీలపై ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలు విన్న ఎస్పీ తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. ప్రతిశుక్రవారం పోలీస్ వేలే ్ఫర్‌రెడ్డి కార్యక్రమం ఉంటుందని వాటిలో తమ సమస్యలు నిర్భయంగా తెలియజేయవచ్చని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహ ణలో సతమతపడకుండా సమస్యలు తొలగించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయడమే లక్ష్యమన్నారు. ఎస్‌బి సిఐ దస్తగిరిబాబు, ఎస్పీ సిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నుండి వైసిపిలో చేరిక

**మంత్రాలయం, జూన్ 30, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శుక్రవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి యువనేత వై.ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ హనుమంతు, డీలర్ నాగేష్, కోసిగి నారాయణ, ఈరన్న, నర్సిరెడ్డి, హుసేని, రోగప్ప, కర్రెన్న, రాగప్ప, అంజి, చిన్న నారాయణ, శ్రీరాములు వీరితో పాటు 20 కుటుంబాలు వైసిపి పార్టీలో చేరారు. వీరికి ప్రదీప్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు .అనంతరం ప్రదీప్‌రెడ్డిని కార్యకర్తలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, నాగరా జు, శంకరప్ప, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెరూరల్, జూన్30, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక జీఎం టాకీస్ ఆవరణంలో ఉన్న హజరత్ సయ్యద్ మాసుంబాషా ఖాద్రీ రహమతుల్లా అల్లెహి సాహెబ్ దర్గా ఉరుసు సందర్భంగా దర్గా కమిటీ ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి శుక్రవారం హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఫాతేహాలు సమర్పించారు. అనంతరం అక్కడి వచ్చిన భక్తులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వయంగా వారికి భోజనం వడ్డించి అన్నదానం గావించారు. పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### కన్నులపండువగా శ్రీదేవి, భూదేవి సమేత

## వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**బేతంచెర్ల, జూన్30, ప్రభాతవార్త:** పట్టణంలోని పూదోట ఆశ్రమం నందు శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. విష్ణు సహస్రనామ అఖండ జపం కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి కళ్యాణ తంతును లోకకళ్యాణార్థం అర్చకులు నిర్వహించడం జరిగింది. అనంతరం సాయంకాలం స్వామి అమ్మవార్లకు గోవింద నామస్మరణ మధ్య పల్లకిసేవ నిర్వహించారు.

# ఆర్జీఎం విద్యాసంస్థల అధినేత వైసీపీ గూటికి..





**నంద్యాల, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో రాజకీయాలు ఎత్తుగడలు, పోకడలు మారుతున్నాయి. వారటు, వీరిటు అన్నరీతిలో అప్పుడే వలసలు ప్రారంభమయ్యాయి. ఇంకా ఎన్నికలకు తొమ్మిది నెలలు సమయం ఉండగానే చేరికలు ఊపందుకున్నాయి. గత జూన్ నెల 20వ తేదిన "ప్రభాతవార్త"లో ప్రముఖ విద్యా సంస్థల అధినేతలు వైసీపీలో చేరేందుకు ముహుర్తం ఖరారు అన్న శీర్షికతో కథనం ప్రచురితమయింది. ఈకథనం నిజం చేస్తు విద్యాసంస్థల అధినేత మిద్దె శాంతిరాముడు, ఆయన తనయుడు మిద్దె శివరాం ముఖ్యమంత్రి సమక్షంలో శుక్రవారం వైసీపీలో చేరారు. ఈచేరిక సమయంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఇంచార్జీ కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిలు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి కండువా కప్పి పార్టీలో చేర్పించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వారికి దిశానిర్దేశం చేస్తు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును సునాయసంగా కైవసం చేసుకునేందుకు చేసిన ప్రయత్నం ఫలించినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో నంద్యాల్లో టిడిపికి మరో భారీషాక్ తగిలినట్లు అర్థమవుతుంది.

**"ప్రభాతవార్త" గతంలో చెప్పిన మేరకు నిజమైన వైనం:** ఈమేరకు ప్రభాతవార్తలో వచ్చిన శీర్షికను గుర్తుచేసుకుంటూ నంద్యాల అర్జీఎం కళాశాలల డైరెక్టరు మిద్దె శివరాం ఒక ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా, పేదల పక్షాన నిలిచి వారి జీవితాలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలును ప్రశంసించారు. పేదల పక్షాన పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి తాము సిద్దంగా ఉన్నామని ఆర్జీఎం కళాశాల డైరెక్టరు మిద్దె శివరాం తెలిపారు. కరోనా కాలంలో కూడ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చేసిన సేవలు అమోఘమని, అపూర్వమని కొనియాడడం విశేషం. బక్రీద్, తొలి ఏకాదశి పండుగల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని మంచి జరగాలని ముఖ్యమంత్రి ఒక మంచి ముఖ్యమంత్రిగా ఉన్నారని కితాబిచ్చారు. గత ప్రభుత్వంతో వృద్దాప్య పెన్షన్ పోల్చుకుంటే ఈప్రభుత్వం 1వ తేదినే వృద్దాప్యపెన్షన్ ఇస్తు ఏడాదికేడాది రూ.250 పెంచుకుంటూ పోతుందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి తయారుచేయాలని చూడడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ముఖ్యమంత్రి, కార్మికులు, ప్రజలు కర్షకులకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఈప్రభుత్వానికి మేం అండగా ఉండాలని నిశ్చయించుకున్నామని అందులో పేర్కొన్నారు. అయితే దీని వెనుక చాల కథ నడిచినట్లు పలు అనుమానాలు వినిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నంద్యాల జిల్లాలో శాంతిరాం, ఆర్జీఎం, శ్యామలా మరెన్నో పేర్లతో పలు విద్యాసంస్థలు, ఇంజనీరింగ్, కళాశాలలు, మెడికల్ కళాశాల, ఫార్మసీ, డి ఫార్మసీ పాఠశాలలు వంటి సుమారు పది నుంచి పదిహేను విద్యాసంస్థలు దిగ్విజయంగా నడుపుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్జీఎం పేరట విద్యాసంస్థలను నెలకొల్పారు. అనంతరం ఒక్కొక్కటిగా పెంచుకుంటూ పోయారు. మాజీ మంత్రి ఫరూక్‌కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ టిడిపిలో ప్రముఖ పాత్ర పోషించేవారు. నంద్యాలలో శివరాం తండ్రి శాంతిరాం గతంలో నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేసి చైర్మన్‌గా పోటీపడ్డారు. ప్రముఖుల వద్ద అడిటర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2000 సంవత్సరం నుంచి శాంతిరాంలు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఆ పార్టీలో నంద్యాల టిక్కెట్ రేసులో కూడ ఉన్నారు. ఒక సామాజిక వర్గానికి ముఖ్యనేతగా కూడ ఉన్నారు. ఆయనకున్న విద్యాసంస్థలను దృష్టిలో వుంచుకొని దీనిపై అనేక ఒత్తిడిలు తెచ్చారన్న ఆరోపణలు, గుస గుసలు వినిపిస్తున్నాయి. రాయలసీమలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలను విద్యాసంస్థల అధిపతులను వైసీపీలో చేర్చుకునేందుకు వ్యూహాత్మకంగా వైసీపీ అదిష్టానం అడుగులు వేస్తుందన్న విషయం విధితమే. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని చేరికలు ఇంకా ఉంటాయని పలువురు రాజకీయ ప్రముఖులు భావిస్తున్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల నియోజకవర్గ పశ్చిమ రాయలసీమ అభ్యర్థిగా టిడిపి పార్టీకి చెందిన భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపునకు కూడ శాంతిరాముడు సహకరించిన సంఘటనలున్నాయి. నంద్యాల్లో 2014లో జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఎంపీగా వైసీపీ తరుపున గెలిచిన ఎస్పీవైరెడ్డి ఒక్కరోజులోనే టిడిపి తీర్థం పుచ్చుకోవడం వెనుక వ్యాపార సంస్థల అభివృద్దికే అన్న అంశం అనాడు వెలుగులోకి వచ్చింది. నంద్యాల జిల్లాలో వైసీపీ పార్టీలో చేరేందుకు మరికొంత మంది వ్యాపార వేత్తలను, విద్యావేత్తలు చేరేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఈమేరకు శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరేందుకు తాడేపల్లి బయలుదేరినట్లు విశ్వసనీయ వర్గాల కథనం ద్వారా తెలుస్తోంది.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా విజయవంతం చేద్దాం



**కర్నూలు రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా విజయవంతం చేద్దామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష అనే కార్యక్రమం ప్రతి సచివాలయంలో ముందుగా నిర్ణయించిన తేదీల్లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, గ్రామసర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటరీలు అందరు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని కచ్చితంగా తీరుస్తామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటరీ వ్యవస్థల ద్వారా సిఎం జగన్ దాదాపు 98శాతం రాష్ట్రంలో ప్రజలకు న్యాయం చేశారన్నారు. ఇంకా రెండుశాతం ఎక్కడైనా మిగిలి ఉంటే ఏదైన కారణాలతో సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న కుటుంబాలకు న్యాయం చేసే విధంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ఒక పార్టీకి..ఒక కులానికి..ఒక మతానికి..సంబంధించినది కాదని ప్రజలందరు జగనన్న సురక్ష ద్వారా వారికి ఏవైన సమస్యలుంటే సచివాలయం ద్వారా తక్షణమే న్యాయం పొందవచ్చని దీనికి అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఆయన అన్నారు. దాదాపు 11అంశాలకు సంబంధించిన సమస్యలను సచివాలయంలోనే పరిష్కారం చేస్తామన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శవంతమైన పాలనను సిఎం జగన్ అందిస్తున్నాడన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మీ సమస్యలన్నింటినీ సచివాలయంలో అన్ని ప్రభుత్వ శాఖ అధికారుల సమన్వయంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, కర్నూలు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ పసుపల భాష, బితంరపాడు మాజీ ఎంపిటిసి చిన్న లక్ష్మన్న, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్ తదితరులున్నారు.

## సేవ చేయాలనే దృక్పదం ప్రతి వ్యక్తిలో ఉండాలి

**-54 సంవత్సరాలుగా పేదలకు సేవలు అందిస్తున్న సంస్థ లయన్స్‌క్లబ్**



**నంద్యాల, జూన్ 30, ప్రభాతవార్త:** పేద గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యరక్షణ విద్యాకార్యక్రమాలు ప్రధాన ధ్యేయంగా లయన్సక్లబ్‌లు పనిచేస్తున్నాయని ప్రతివ్యక్తిలో దయార్ధ హృదయంతో సేవ చేయాలని గుణం కలగాలని ఆది లయన్స్‌క్లబ్ సభ్యుల్లో ఉందని లయన్స్‌క్లబ్ సీనియర్ నాయకులు ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ, లయన్స్ మాజీ గవర్నర్ నాగేశ్వర్‌రావు, డా.బాలమద్దయ్యలు ఎవిఆర్ ప్రసాద్‌లు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పిట్టం వెంకట సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి సోమేసుల నాగరాజు, కోశాధికారిగా మామిళ్ల నాగరాజు చేత ప్రమాణస్వీకారం చేయించారు. నంద్యాల లయన్స్‌క్లబ్ 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గ కార్యక్రమం ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని 206 దేశాల్లో 45 వేల క్లబ్‌ల్లో 14 లక్షల మంది లయన్స్‌సభ్యులతో అంతర్జాతీయ లయన్స్‌క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో ఏదో ఒకమూల ఈరోజు నంద్యాల్లో కార్యక్రమం జరిగితే రేపు మరోచోట మరో కార్యక్రమం జరిగే విధంగా సేవలు అందిస్తుందని భారతీయ సంస్కృతిలో భాగంగా సర్వేజనా సుఖీనోభవ వంతు అన్నదే ధ్యేయంగా లయన్స్‌క్లబ్ సభ్యులు వసుధైక కుటుంబంలో భాగంగా మానవవులందరు సమానులే అన్న సూచనతో ప్రజలందరికి సేవ చేయడం కోసమే భగవంతుడు ఈ మానవజన్మ అందించాడని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడ ప్రజలకు నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈసందర్భంగా గత ఏడాది అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారిగా సేవలు అందించిన చంద్రమోహన్, కూర ప్రసాద్ రత్నలను ఘనంగా సత్కరించారు. సమావేశంలో పోసిన సుబ్బారావు, ఉపేంద్రనాద్‌రెడ్డి, షావలిరెడ్డి, సుధాకర్, చంద్రమోహన్, కొశెట్టి చంద్రశేఖర్, భవిరిశెట్టి శ్రీకాంత్, రవిప్రకాష్, కొశెట్టి వేణుమాదవ్, భవనాశి నాగమహేష్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్...



**కర్నూలు క్రైమ్, జూన్, 30, ప్రభాతవార్త :** కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం గారి ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనల పై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కర్నూలు కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సి క్యాంప్ ఓల్డ్ ఈద్గా చెన్నమ్మ సర్కిల్‌లో మోటర్ వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 25 మంది మైనర్ల పై ట్రాఫిక్ నిబందనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.50875 జరిమాన విధించడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషం దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ రైడింగ్ వెళ్లకూడదు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్లకూడదని త్రిబుల్ రైడింగ్ పోకూడదు హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదములు వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ వివరించారు. ప్రత్యేకగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పడం జరిగిందన్నారు. అంతే కాకుండా మైనర్లచే ఇంకేప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించము అని ప్రతిజ్ఞ చేయించారు.

## కలెక్టరు దెబ్బకు.... అబ్బా అన్న రాజకీయం

**-నిన్న అర్థరాత్రి స్లాబ్ వేశారు....నేడు కూల్చివేశారు...**

**-వక్ఫ్‌బోర్డు స్థలం కబ్జాకావడంతో కలెక్టరు ఆగ్రహం**

**-స్లాబ్ వేసే సమయంలో అధికార పార్టీ నాయకుడు అక్కడే ఉండి పనిముగించారు.- ప్రభాతవార్తకు స్పందన**



**నంద్యాల, జూన్ 30, ప్రభాతవార్త:** ఎన్నోసంవత్సరాల నుంచి వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతం కావడం అయా అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా భవన నిర్మాణాలు నిర్మించుకున్నారు. కానీ గురువారం నూనెపల్లె జామియా మసీదు వక్ఫ్‌బోర్డు మాన్యంలో అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లను గురువారం స్లాబ్ వేసేందుకు రంగం సిద్ధం చేశారు. అక్కడికి అధికారులు, పత్రికా విలేఖరులు పోవడంతో సమస్య తీవ్రతరం కాకూడదనే భావనతోనే కొంతమేర స్లాబ్ వేసి నిలబెట్టారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో అర్థరాత్రి సమయంలో షాపింగ్ కాంప్లెక్స్ భవనాలకు స్లాబ్ వేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఆ భవన నిర్మాణ స్లాబ్ వేయడంతో మున్సిపల్ అధికారులు, వక్ఫ్‌బోర్డు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టిడిపి, వైసీపీ కౌన్సిలర్లు అక్రమంగా వక్ఫ్‌బోర్డు స్థలంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేయాలని తీర్మానం చేశారు. కలెక్టరు ఇచ్చిన అదేశాల మేరకు వక్ఫ్‌బోర్డు డిఎండబ్ల్యుఓ నబియా పర్విన్ వర్కుబోర్డు ఇన్‌స్పెక్టరు ఇమ్రాన్‌లు, మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డిని రంగంలోకి దించి పోలీస్ స్పెషల్ బెటాలియన్‌ను రప్పించి వక్ఫ్‌బోర్డులో నిర్మించిన అక్రమ కట్టాడాలని శుక్రవారం కూల్చివేశారు. సర్వేనం.231, 47, 52 లో నూనెపల్లె జామియా మసీదుకు చెందిన 75 ఎకరాల వక్ఫబోర్డు స్థలాలు చాల సంవత్సరాలుగా అన్యాక్రాంతం అవుతూ అక్రమాలకు గురవుతున్నాయి. ఈకట్టడ నిర్మాణంలో 21వ వార్డులో ఉండడం విశేషం. కట్టడాలను నిలిపివేయాలని అధికారులు అదేశించినప్పటికి ఓ వైసీపీ నాయకుడు అక్కడే ఉండి రాత్రికి రాత్రి స్లాబ్‌ను వేశారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం, స్లాబ్ వేయడం జరిగినప్పటికి చొరవ తీసుకొని జేసిబి ద్వారా దాన్ని తొలగించడంతో నంద్యాల పట్టణంలోని ప్రజలు, రాజకీయ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జింక పిల్ల అప్పగింత



**మిడుతూరు, జూన్30, ప్రభాతవార్త ;** మండలంలోని నంద్యాల రహదారి నుంచి జలకనూరు గ్రామానికి వెళ్లే రహదారిలో తల్లి నుంచి విడిపోయిన జింక పిల్లను స్థానికులు గుర్తించారు. ఆ జింకపిల్ల కుక్కల బారిన పడకుండా జాగ్రత్తఆ కాపాడి రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలోని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

## జలజీవన్ పథకం కింద ప్రజల తాగునీటి అవసరాలు శాశ్వతంగా పరిష్కరిస్తాం..!



**పత్తికొండ, జూన్ 30, ప్రభాతవార్త :** జలజీవన్ పథకం కింద పట్టణంలోని ప్రజల తాగునీటి అవసరాలు శాశ్వతంగా పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. సుమారు రూ.3.01కోట్ల వ్యయంతో ప్రతినిత్యం రెండు మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసి పంపిణీ చేసే సామర్థ్యంతో ఫిల్టర్ బెడ్లు, పైప్‌లైన్ నిర్మాణం చేపట్టేందుకు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీదేవి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలజీవన్ పథకం కింద పట్టణంలో ప్రతి ఇంటికి కొళాయి వేయించి, శుద్ద జలం పంపిణీ చేసే విధంగా కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, కాంట్రాక్టర్ అఖీల్, పులికొండ, కొత్తపల్లి గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి జిల్లా నాయకులు శ్రీరంగడు, రామచంద్ర, మిరపకాయ దాబా వెంకటేశ్వర్లు, బలరాముడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని దిగ్బంధించడం అప్రజాస్వామికం



**ఆదోని రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీని మణిపూర్‌లో హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించి భాదిత వర్గాలను పరామర్శించడానికి వెళ్లగా ఎయిర్‌పోర్టులోనే దిగ్బంధించి వారిని ముందుకు వెళ్లనీయకపోవటం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంతప్ప, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్‌దోకలు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కాన్వాయ్‌పై పోలీస్ చర్యలను ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పార్టీ సీనియర్ నేతను అడ్డుకోవడంతో బిజెపి నియంత విధానాలకు అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు. మణిపూర్ రాష్ట్ర ప్రజల వేదనను తెలుసుకోవడానికి అలాగే శాంతి సందేశాన్ని ఇవ్వడానికి రాహుల్‌గాంధీ మణిపూర్‌కు వెళితే ఇలా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులకు మరియు గిరిజన సేవకు మధ్య రిజర్వేషన్ వివాదాలపై సమన్వయ పరచడంలో మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గత 50రోజులుగా హింసను అదుపుచేయటంలో ఘోరంగా విఫలమైందన్నారు. గత నెలరోజులుగా ఇంటర్‌నెట్ మరియు ప్రసార మాధ్యమాలను ఆపేయడంతో ప్రపంచానికి తెలియనీయకుండ పాలక బిజెపి చేస్తున్న ప్రయత్నాలను బహిర్గతం చేసేందుకు కాంగ్రెస్ ఉపక్రమించిందని సోనియా గాంధీ లేఖతో మొదటిసారి బిజెపి మణిపూర్ అంశంపై స్పందించిందని, అలాగే నేడు రాహుల్ పర్యటనతో ఎక్కడ నిజాలు బయటపడతాయోనని వారిని నిలువరించారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో బిజెపి పాలన అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తుందని తక్షణమే మణిపూర్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వై మారుతిరావు, నాయకులు దేవిశెట్టి వీరేఫ్, పట్టణ కార్యదర్శి సాయినాథ్, సుంకన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్ర వైభవంపై జాతీయ సదస్సుప్రారంభం




**శ్రీశైలంప్రాజెక్టు, జూన్30, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో శుక్రవారంనాడు శ్రీశైల క్షేత్ర వైభంపై జాతీయ సదస్సు కమాండ్ కంట్రోల్ రూము వద్ద గల సమావేశ మందిరంలో ప్రారంభమైంది. మొదటగా ఏపి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ శ్రీశైలమహక్షేత్రానికి అనాదిక్షేత్రం అనే ప్రసిద్ది ఉందన్నారు. అదే విధంగా యుగయుగాలుగా ప్రసిద్దిపోందిన ఈక్షేత్రం భూమండలానికి నాభిస్థానంగా ప్రసిద్దమైందన్నారు. ఈక్రమంలోనే బారతదేశంలో ఎక్కడ ఏ పూజ చేసినా, ఏ వత్రం ఆచరించినా మన ఉనికి శ్రీశైలక్షేత్రాన్నే కేంద్రంగా చేసుకోని చెబుతారన్నారు. అదే విధంగా ఈఓ లవన్న మాట్లాడుతూ మరెక్కడా లేని విధంగా జ్యోతిర్లింగం, మహశక్తి స్వరూపిణి ఒకే ఆలయ ప్రాంగణంలో ఉండటం ఈ క్షేత్రం యొక్క విశేషమన్నారు. దివ్యక్షేత్రంగా పేరొందిన శ్రీశైలక్షేత్రం, పవిత్రతీర్థంగా, గోప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా కూడా ప్రసిద్దమైందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు విశ్వవిధ్యలయ డీన్ డా.ఎం.శ్రీనివాసరావు ఆధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ శ్రీశైలానికి సంబందించిన పలు చారిత్రక అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, సభ్యులు మేరాజోత్ హనుమంతు నాయక్, శ్రీశైలదేవస్థాన విశ్రాంత సంపాదకులు డా.వి.ఎం.చక్రవర్తి, స్థానిక తెలుగు విశ్వవిధ్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఇ.శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న శేషవస్త్రం, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుకు సమన్వయంతో పని చేయండి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జూన్ 30, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలయ్యేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరి యంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించిన జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మధ్య ఎలాంటి గ్యాప్ ఉండకూడదన్నారు. చట్టం అమలులో భాగంగా కల్పించాల్సిన రిహాబిలిటేషన్, రిలీఫ్ అంశాలను వేగవంతం చేసేందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో సబ్యులుగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్స్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ సబ్యులుగా ఉంటారన్నారు. గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లో మాత్రమే సివిల్ రైట్స్ డే జరిపితే లక్ష్యం నెరవేరదని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైతే వివక్ష జరుగుతుందో అక్కడ సమానత్వం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల సమక్షంలో సివిల్ రైట్స్ డే జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాల పురోగతిని డిఎస్పీలు కలెక్టర్ కు వివరించారు . వాటిని నిర్ణీత గడువులో పరిష్కరించాలని కలెక్టర్ వారిని ఆదేశించారు.. సమావేశంలో ఆదొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మిదేవి, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు, డీఎస్పీలు, ఆర్డీవోలు, డివిఎంసి కమిటీ సబ్యులు రవిశా, ప్రబుదాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.